కల్పశ్రీ బాధ్యతల స్వీకరణ



కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న కల్పశ్రీ

ప్రజాశక్తి-పాడేరు : రంపచోడవరం సబ్ కలెక్టర్‌గా నియమితులైన కెఆర్.కల్పశ్రీ తాను ఉద్యోగ బాధ్యతలు స్వీకరణకు ముందుగా సోమవారం జిల్లా కలెక్టర్ ఎఎస్.దినేష్‌కుమార్‌ను ఆయన చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసారు. కలెక్టర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, పరిచయం చేసుకున్నారు. కాగా 2022 ఐఎఎస్ బ్యాచ్‌కు చెందిన కె.ఆర్ కల్పశ్రీ గతంలో పల్నాడు జిల్లా సహాయ కలెక్టర్‌గా పనిచేసి, ఇటీవల బదిలీల్లో రంపచోడవరం సబ్‌కలెక్టర్‌గా నియమితులయ్యారు.

పర్యవేక్షణా లోపం.. గిరి బిడ్డలకు శాపం!

- విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై కలవరం
- నాణ్యమైన ఆహారానికి నోచుకోని వైనం
- ఇదీ గిరిజన ఆశ్రమ విద్యాలయాల తీరు

గిరిజన బాలికలు, బాలుర ఆశ్రమ పాఠశాలల్లో పర్యవేక్షణ లోపం విద్యార్థుల పాలిట శాపంగా మారుతోంది. తల్లిదండ్రులు కాయకష్టం చేసుకుని తమ బిడ్డలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలనే ఆశతో వారిని దూరాన ఉన్న వసతి గృహాల్లో చేర్పిస్తే, కన్న బిడ్డల్లా వారి బాగోగులు చూడాల్సిన నిర్వాహకులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. పెట్టే అన్నం నుంచి చదువు వరకూ వారికి సమస్యలే. ఇటీవల వసతిగృహాల్లో వెలుగు చూసిన ఘటనలే వీటికి నిదర్శనం. డుంబ్రిగుడ మండలం జాముగూడ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలలో పాడైన గుడ్లు తిని విద్యార్థినులు అస్వస్థతకు గురికావడం, తాజాగా జి.మాడుగుల మండలం బంధవీధి గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థులు అదృశ్యం అవడం...

ప్రజాశక్తి-పాడేరు టౌన్: పాడేరు ఐటిడిఎ పరిధిలో 11 మండలాల్లో 122 గిరిజన సంక్షేమ పాఠశాలలు, 11 కస్తూర్బా విద్యాలయాలు, గురుకులాలు, 11 ఏకలవ్య పాఠశాలలున్నాయి. గిరిజన బిడ్డల విద్యాభివృద్ధికి ప్రభుత్వాలు ఏటా రూ.కోట్లు ఖర్చు చేస్తున్నారు.. పలు పథకాల పేరుతో సౌకర్యాలు, ప్రోత్సాహకాలు అందిస్తున్నాయి. గిరిజన బాలల విద్యాభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు క్షేత్రస్థాయిలో అమలులో వాస్తవ విరుద్ధమైన పరిస్థితులు దర్శనమిస్తున్నాయి.

మెనూకు తూట్లు..

గిరిజన ప్రాంత విద్యార్థులకు విద్యతోపాటు నాణ్యమైన భోజనం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నా, నిర్వాహకుల నిర్లక్ష్యంగా విద్యార్థులకు నాసిరకపు భోజనమే దిక్కు అవుతుంది. విద్యార్థుల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం అందిస్తున్న మెనూ పూర్తిస్థాయిలో అమలు కావడం లేదు. పలు బాలికల, బాలురు ఆశ్రమ పాఠశాలలో వండించే మెనూ.. పెట్టిందే తినాలి. నాణ్యమైన పోషకాహారం అందించాల్సి ఉన్నా, అది కాగితాల్లోనే తప్ప, ఆచరణలో అమలు జరగడం లేదు. మెనూ బోర్డు ప్రదర్శన అనేక చోట్ల కనిపించదు. ఆశ్రమ పాఠశాలల్లో మెనూ నిబంధనల ప్రకారం అమలవుతున్నదీ? లేనిదీ? పర్యవేక్షించే దిక్కు లేదని ఇటీవల ఘటనలు రుజువు చేస్తున్నాయి. అధికారుల పర్యవేక్షణాలేమితో ఆశ్రమాల నిర్వాహకులు ఇష్టారాజ్యంగా భోజనాలను పెడుతూ గిరి బాలల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారనిపలువురు అంటున్నారు. మెనూ సక్రమంగా అమలు జరగడం లేదని ఉన్నతాధికారుల ఆకస్మిక తనిఖీల్లో వెలుగు చూస్తున్నా, చర్యల్లో నిర్లక్ష్యం, నిర్లిప్తతకు కారణాలేంటో అంతుపట్టడం లేదు. పూర్తిస్థాయి మెనూకు సంబంధించిన సరుకులు అందించడం లేదని, మెస్ చార్జీలు పెంచడం లేదని ఆశ్రమ వసతి గృహాల నిర్వాహకులు చెబుతున్నారు.

విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై తల్లిదండ్రుల్లో భయం

ప్రభుత్వ విద్యాలయాలు, ఆశ్రమాల్లో చేర్పిస్తే తమ పిల్లలకు భద్రతతోపాటు మంచి చదువు అందుతుందని ఎంతో నమ్మకంతో ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులకు ఇటీవల చోటుచేసుకుంటున్న ఘటనలు కలవరానికి గురిచేస్తున్నాయనే చెప్పాలి. ప్రభుత్వం మంచి మెనూనే నిర్దేశిస్తున్నప్పటికీ, అమలులో లోపం వల్ల నాణ్యతలేని భోజనం తింటూ అస్వస్థతకు గురయ్యే ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. జాముగూడ ఆశ్రమ ఘటనే దీనికి నిదర్శనం. ఇక ఆశ్రమాల్లో తమ పిల్లలకు భద్రత, భరోసా, రక్షణ ఉంటుందని భావించినా, బంధవీధి ఘటనలో దానిపైనా అనుమానాలే వ్యక్తమౌతున్నాయి.

పర్యవేక్షణ సక్రమంగా లేదు

గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో సమస్యలన్నింటికీ అధికారుల పర్యవేక్షణా లేమియే కారణం. జాముగూడలో కలుషిత ఆహారంతో విద్యార్థుల అస్వస్థత దీనికి నిదర్శనం. నాసిరకం భోజనంతో విద్యార్థులను ఆసుపత్రులను పాల్జేసిన అధికారుల నిర్వాకం సిగ్గుచేటు. ఇప్పటికైనా పరిస్థితులను చక్కదిద్దకుంటే తల్లిదండ్రులతో కలిసి ఆందోళన చేస్తాం.

- జీవన్‌కృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి



అరకులోయ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కలుషిత ఆహార బాధిత జాముగుడ ఆశ్రమ పాఠశాల చిన్నారులు (ఫైల్)

ఉన్నతాధికారుల ఉదాసీనత..

పాడేరు ఐటిడిఎ పరిధిలో ఉన్న గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలపై ఐటిడిఎ ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడింది. పర్యవేక్షణ లోపంతో మన్యంలో గిరిజన విద్యార్థులకు విద్యను అందించే ఆశ్రమ పాఠశాలలు అక్రమాలకు నిలయాలుగా మారాయి. రికార్డులకు, వాస్తవానికి పొంతనలేని విద్యార్థుల హాజరు మాయాజాలం. మెనూ సక్రమంగా అమలు చేయకపోవడం. మెనూ స్టాక్ రిజిస్టర్లుకు, సరుకుల నిల్వల్లో పెద్ద ఎత్తు తేడాలు ఉంటున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఆశ్రమ పాఠశాలలను టిడబ్ల్యూ డిడి, మండల స్థాయి అధికారులు, ఎటిడబ్ల్యూఒలు ఆకస్మిక తనిఖీలు చేయాల్సి ఉన్నా అవన్నీ జరుగుతున్న దాఖలాలు లేవు. తనిఖీల్లో లోపాలు వెలుగు చూసిన ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. అప్పుడప్పుడు పాఠశాలలకు వెళ్లి నామమాత్రంగా అధికారులు తనిఖీలు చేస్తుంటారు. ఐటిడిఎ పిఒ స్థాయి ఉన్నతాధికారులు తనిఖీలకు వచ్చే విషయం ముందుగా డిడి, ఎటిడబ్ల్యూలు, పాఠశాల సిబ్బందికి చేరడంతో లోపాలు కనిపించకుండా అధికారులు వచ్చే సమయానికి అన్నీ చక్కదిద్దేస్తారు. అలాకాకుండా ఆకస్మిక తనిఖీలు చేస్తే లోపాలు కనిపిస్తాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు నాణ్యమైన మెనూ అందించి విద్యార్థులు భవిష్యత్తుకు మంచి బాటలు వేసేలా చర్యలు తీసుకోవాలని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

ముగ్గురు ఆశ్రమ ఉద్యోగుల సస్పెన్షన్

- విద్యార్థినుల అదృశ్యంపై ఐటిడిఎ పిఒ ఆగ్రహం
- బందవీధి ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ
- హెచ్‌ఎం, డిప్యూటీ వార్డెన్, కమాటీలపై వేటు
- గిరిజన సంక్షేమ డిడి, ఎటిడబ్ల్యుఒలపై మండిపాటు



బంధవీధి ఆశ్రమ పాఠశాల ఆకస్మిక సందర్శనలో పిఒ అభిషేక్

పాడేరు : ఆశ్రమ పాఠశాల విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ హెచ్చరించారు. మండలంలోని బంధవీధి ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు అదృశ్యమయ్యారనే సమాచారంతో దివారం రాత్రి 10 గంటలకు ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, డిప్యూటీ వార్డెన్ బాధ్యరాహిత్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. డిప్యూటీ డైరెక్టర్ ఐ.కొండలరావు, ఎటిడబ్ల్యుఒ తిరుపాల్ పర్యవేక్షణాలేమిపై మండిపడ్డారు. ఆశ్రమ పాఠశాలను సక్రమంగా పర్యవేక్షించాలని, ఇటువంటి సంఘటనలు పునరావృతమైతే చర్యలు తీసుకుంటామని గిరిజన సంక్షేమ డిడి, ఎటిడబ్ల్యుఒలను హెచ్చరించారు.బాలికల అదృశ్యంపై సంబంధం ఉన్న డుంబ్రిగుడ మండల పరిషత్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్‌పై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులను పాఠశాలను విడిచి బయటికి ఎందుకు వెళ్లారని ఆరా తీశారు. బంధవీధి ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.సుమిత్ర,, డిప్యూటీ వార్డెన్ జానకి, కమాటి పద్మావతిలను సస్పెండ్ చేస్తున్నామని వెల్లడించారు. భారత్ గ్యాస్ కంపెనీలో పనిచేస్తున్న చిన్న బాబు, గోపీచంద్‌పై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని జి.మాడుగుల ఎస్ఐని పిఒ ఆదేశించారు

జాముగూడ ఆశ్రమ హెచ్‌ఎం సస్పెన్షన్

ప్రజాశక్తి-డుంబ్రిగుడ: మండలంలోని జాముగుడ ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో కలుషిత ఆహారంతో విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటన తెలిసిందే. కలుషిత ఆహారంతో విద్యార్థుల అస్వస్థత ఘటనపై స్పందించిన పాడేరు ఐటిడిఎ పిఒ వి.అభిషేక్, దీనికి బాధ్యులను చేస్తూ పాఠశాల హెచ్‌ఎం, వార్డెన్‌గా విధులు నిర్వహిస్తున్న సుజాతను సస్పెండ్ చేస్తూ ఉత్వర్వులు జారీ చేశారు. ఈ విషయాన్ని స్థానికగిరిజన సంక్షేమ సహాయ అధికారి మల్లికార్జునరావు విలేకరులకు తెలిపారు. పిఒ జారీ చేసిన సస్పెన్షన్ ఉత్తర్వులను సిబ్బందితో పంపించి, హెచ్‌ఎం సుజాతకు అందజేయాలని సూచించగా, ఆమె తీసుకోవడానికి నిరాకరించారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి -పాడేరు : జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో చింతూరు డివిజన్ పరిధిలోని అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ నుండి అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చింతూరు డివిజన్ పరిధిలోని విఆర్. పురం, మండలంలోని శ్రీరామగిరి పంచాయతీ పరిధిలో శ్రీరామగిరి, చొక్కంపల్లి, కొత్తూరు, అల్లూరు, రామవరం పంచాయతీ రామవరం, ఎవిగూడెం, చిన మోకపల్లి పంచాయతీలో చింతరేవుపల్లి, గుండుగూడెం తదితర గ్రామాలలో వరద ప్రభావానికి గురయ్యే అవకాశం ఉన్నందున, ఆయా గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి ఏర్పాట్లు చేయాలని సూచించారు. గోదావరి, శబరి నదులకు 9లక్షల క్యూసెక్కుల నీరు చేరే అవకాశం ఉన్నందున తగిన భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. గోదావరి నీటిమట్టం 35 అడుగులు దాటితే పలు రహదారులు ముంపునకు గురయ్యే అవకాశం ఉందన్నారు. గ్రామ స్థాయి అధికారులు స్థానికంగా అందుబాటులో ఉండి ప్రజలకు అవసరమైన నిత్యావసర సరుకులు సిద్ధం చేసుకుని పంపిణీ చేయాలన్నారు. బియ్యం, పప్పులు, పామాయిల్ ఎంఎల్ఎస్ పాయింట్లకు చేర్చాలన్నారు. ఎంపిడిఒలు, తాహశీల్దారులు అప్రమత్తంగా ఉండి, అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ముంపు ప్రభావిత ప్రాంతాల్లోని వృద్ధులు, గర్భిణులు,బాలింతలను ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. చింతూరులో కమాండ్ కంట్రోల్ రూం ఏర్పాటు చేయాలన్నారు. అవసరమైన మందుల నిల్వలను అందుబాటులో ఉంచాలని సూచించారు. గంటగంటకూ వరదనీటి మట్టాలనుపరిశీలించాలని సూచించారు. వైద్య ఆరోగ్యశాఖ, గ్రామీణ నీటి సరఫరా విభాగం పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేసారు. విద్యుత్తు సమస్యలుంటే వెంటనే పరిష్కారం చేయాలని ఆదేశించారు. వరద సహాయక చర్యలు, ఇతర సంఘటనల సమాచారం సకాలంలో అందించాలన్నారు. ప్రజల నుండి ఎక్కడా ఎటువంటి ఫిర్యాదులు రాకుండా సేవలందించాలన్నారు. సమావేశంలో ఎస్‌పి అమిత్ బర్దర్, జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎంజె. అభిషేక్ గౌడ్, చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జమాల్ భాషా, జిల్లా అధికారులు, తాహశీల్దారులు, ఎంపిడిఒలు పాల్గొన్నారు.

వాగుల వద్ద రక్షణ ఏర్పాట్లు

ఐటిడిఎ పిఒ కట్టా సింహాచలం



టెలీకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న ఐటిడిఎ పిఒ కట్టా సింహాచలం, చిత్రంలో సబ్ కలెక్టర్ ప్రశాంత్‌కుమార్

ప్రజాశక్తి-రంపచోడవరం

వాయుగుండం ప్రభావం వల్ల భారీ వర్షాలకు వాగులు పొంగుతున్న సందర్భంగా ఎక్కడికక్కడ వాగుల వద్ద రక్షణ చర్యలు చేపట్టినట్టు రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. సోమవారం స్థానిక ప్రాజెక్ట్ అధికారి వారి ఛాంబర్ నుండి అన్ని మండలాలకు సంబంధించిన తహ్సీల్దార్లు, ఎంపీడీవోలతో, సచివాలయల సిబ్బందితో రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్ట సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ యస్. ప్రశాంత్ కుమార్ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పిఒ కట్టా సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీలోని కాలువలు ఎక్కువ పొంగే ప్రమాదం ఉన్నందున ప్రజల కాలువలు దాటే ప్రాంతాలలో రెవెన్యూ సిబ్బందిని, సచివాలయ సిబ్బందిని ఎక్కడికి అక్కడ డ్యూటీలు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. అన్ని గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఎక్కడికక్కడ పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. రంపచోడవరం, అడ్డతీగల, మారేడుమిల్లి యూత్ ట్రైనింగ్ సెంటర్ల లో 40 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల వయసు మధ్య గల వారికి జీవనోపాదులు కల్పించే విధంగా వివిధ రకాలైన శిక్షణలు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. సబ్ కలెక్టర్ యస్.ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ పకృతి వైపరీత్యాలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనే బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. ప్రజా సమస్యల వేదిక (గ్రీవెన్స్)కు వచ్చిన సమస్యల దరఖాస్తులు ఎన్ని పరిష్కరించినది ఇంకెన్ని పరిష్కరించవలసి ఉన్నది లిస్టు తయారు చేసే సమర్పించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో యస్ఓ టి.మార్తమ్మ, అన్ని మండలాలకు సంబంధించిన తాసిల్దార్లు, డిప్యూటీ తాసిల్దారులు, ఎంపీడీవోలు, గ్రామ సచివాలయాలకు సంబంధించిన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గండి కొత్తగూడెం బ్రిడ్జి మరమ్మతులకు కృషి

చింతూరు ఐటిడిఎ పిఒ అపూర్వ భరత్



ఐటిడిఎ పిఒకు సమస్యలను వివరిస్తున్న వైస్ ఎంపిపి పెంటయ్య, సిపిఎం ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి-కూనవరం

మండలంలోని పెద్ద ఆర్కూర్ గ్రామపంచాయతీ పరిధిలోని గండి కొత్తగూడెం గ్రామం వద్ద వాగుపై ఉన్న బ్రిడ్జి మరమ్మతులకు కృషి చేస్తానని చింతూరు ఐటిడిఎ పిఒ అపూర్వ భరత్ అన్నారు. మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు ఈ బ్రిడ్జి మరమ్మతులకు గురైంది. దీంతో రేపాక నుండి గండి కొత్తగూడెం వెళ్లే రోడ్డు కంకర రాళ్లు తేలి కనీసం మోటర్ సైకిల్, అంబులెన్స్ కూడా వెళ్లే పరిస్థితి లేదు. ఈ సమస్యలను చింతూరులో సిపిఎం ప్రజాప్రతినిధుల బృందం ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భరత్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన వెంటనే స్పందించి మరమ్మతులకు గురైన బ్రిడ్జిని, రోడ్డును పరిశీలించేందుకు వెళ్లారు. కొంత దూరం వెళ్లిన తర్వాత పిఒ వాహనం మొరాయించడంతో కిలోమీటర్ వరకు కాలినడకన వెళ్లి బ్రిడ్జిని సందర్శించి పరిశీలించారు. తక్షణమే మరమ్మతులు చేయించడానికి కృషి చేస్తానని సిపిఎం ప్రజా ప్రతినిధులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూనవరం వైస్ ఎంపీపీ కొమరం పెంటయ్య, సిపిఎం నాయకులు మేకల నాగేశ్వరరావు, పెద్ద ఆర్కూర్ సర్పంచ్ నాగమణి, ఎంపీటీసీ అమ్మాజీ, చూచిరేవుల గూడెం ఎంపీటీసీ కారం జయసుధ, లింగాపురం సర్పంచ్ సోడి శంకర్, రేగులపాడు సర్పంచ్ బొగ్గ రామారావు, కూటూరు సర్పంచ్ బొగ్గ ఎంకమ్మ, తదితరులు పాల్గొన్నారు.



సోకేలేరు వాగులో వరద ఉధృతి తగ్గకపోవడంతో ముంపులోనే ఉన్న రహదారి

శాంతించిన శబరి, సీలేరు నదులు

- ఇంకా తెరుచుకోని రహదారులు

ప్రజాశక్తి-చింతూరు

గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చింతూరు మండలంలోని పలు వాగులు, శబరి, సీలేరు నదులు పొంగి ప్రవహించగా, సోమవారం నాటికి నెమ్మదిగా ప్రమాదవ స్థాయి నుంచి తగ్గటం ప్రారంభించాయి. అయినా కానీ వాగులు నీరు స్థాయి పూర్తిస్థాయిలో తగ్గకపోవడంతో ఇంకా రహదారులు వరద నుండి బయట పడలేదు. సోమవారం కొంతమేర శాంతించిన వర్షాల వలన వరద ప్రభావం క్రమంగా తగ్గుముఖం పట్టింది. ఇంకా ముంపులోనే చత్తీస్గఢ్ ఒడిస్సా రహదారులు ఉండటంతో రవాణా సౌకర్యం మెరుగుపడలేదు. మంగళ, బుధవారాల్లో వరద నీరు తగ్గవచ్చని రవాణా సౌకర్యం కూడా కొనసాగుతుందని స్థానిక అధికారులు తెలిపారు. సోకులేరు వాగు వద్ద నీరు రోడ్డుపై ఉండటంతో వీఆర్పురం, కూనవరం రెండు మండలాలకు ఇంకా రవాణా వ్యవస్థ లేకుండా ఉంది. అధికారులు నాటు పడవలను వాగుల వద్ద లోతట్టు ప్రాంతాల వద్ద సిద్ధం చేసి ఉంచారు.



రైతులకు సూచనలు ఇస్తున్న వ్యవసాయ అధికారి చక్రధర్

పంట పొలాల పరిశీలన

ప్రజాశక్తి-రాజవొమ్మంగి

మండలంలోని జడ్డంగి గ్రామంలో ఇటీవల కురుస్తున్న వర్షాలకు నీట మునిగిన వరి పంట పొలాలని ఇంచార్జి వ్యవసాయ అధికారి పి.చక్రధర్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ, ఎంటీయూ-1318 వరి రకం సుమారు 5-6 రోజులు, ఎంటీయూ-1061 వరి రకం సుమారు 6-7 రోజులు ముంపునకు తట్టుకుంటాయని తెలిపారు. నీట మునిగిన పొలాల నుండి నీరు బయటకి తీసిన వెంటనే 20కిలోల యూరియా, 20కిలోల పొటాష్ ఎరువులు వేయాలన్నారు. ఈ వాతావరణంలో తెగుళ్ల నివారించడానికి గాను 1 లీటర్ నీటికి 1గ్రాము కార్బెండిజం, 1 గ్రాము కార్బెండిజం, 1గ్రాము మాంకోజెబ్ కలిపి పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమం లో వీఏఏ ప్రవీణ్ కుమార్,రైతులు పోల్గొన్నారు.



రమణ మృతదేహం

డెంగీ లక్షణాలతో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-రాజవొమ్మంగి

మండలంలోని లబ్బర్తి గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ పి రమణ (35) డెంగ్యూ లక్షణాలతో సోమవారం ఉదయం మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. ఇటీవల జ్వరంతో బాధపడుతూ రమణ నాలుగు రోజులుగా పిహెచ్సిలో వైద్య సేవలు పొందుతున్నాడు. జ్వరం తగ్గకపోవడంతో పాటు బాగా నీరసించడంతో సోమవారం వేరే ఆసుపత్రికి తీసుకువెళ్దామని భవిస్తున్న సమయంలో పరిస్థితి విషమించి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రమణ మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

యూనియన్ బ్యాంకులో ఎటిఎం ఏర్పాటు

ప్రజాశక్తి -సీలేరు



కొత్తగా ఏర్పాటు చేసిన ఎటిఎం

జీకే వీది మండలం సీలేరు యూనియన్ బ్యాంకులో కొత్త ఏటీఎం ఏర్పాటు చేశామని, బ్యాంకు ఖాతాదారులు ఏటీఎం సేవలు పొందవచ్చునని యూనియన్ బ్యాంక్ మేనేజర్ పి. సూర్య శేఖర్ వెల్లడించారు. ఆయన స్థానిక విలేకరులతో సోమవారం మాట్లాడుతూ యూనియన్ బ్యాంకు లో గతంలో ఏర్పాటు చేసిన ఏటీఎం తరచూ మొరాయిస్తుండడంతో బ్యాంకు ఖాతాదారులు అనేక ఇబ్బందులు ఏర్పడేవని పేర్కొన్నారు. మారు మూల నుంచి వచ్చిన కొంతమంది ఖాతాదారులకు అవగాహన లేకపోవడంతో విత్డ్రాలు డిపాజిట్ చేసేటప్పుడు సాంకేతికపరమైన సమస్యలు ఏటీఎంలో ఏర్పడేవని తెలిపారు. ప్రస్తుతం నూతనంగా ఏర్పాటు చేసిన ఏటీఎం ఒక్క విత్డ్రాలు మాత్రమే చేసుకోవడానికి దోహదపడుతుందని ఈ విషయాన్ని ఖాతాదారులు గ్రహించాలని సూచించారు. ఖాతాదారులు ఇబ్బందులను దష్టిలో ఉంచుకొని యు బి ఐ యాజమాన్యానికి కొత్త ఏటీఎం ఏర్పాటు చేయాలని కోరడంతో యాజమాన్యం స్పందించి కొత్త ఏటీఎం మంజూరు చేసిందన్నారు. ఈ మేరకు సోమవారం స్థానిక యూనియన్ బ్యాంకులో కొత్త ఏటీఎం ఏర్పాటుచేసి సేవలు అందుబాటులోకి తెచ్చామని ఖాతాదారులు ఏటీఎం సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

కూలిన ఇళ్లకు పరిహారమేదీ ?

ప్రజాశక్తి- పెదబయలు : భారీ వర్షాలు, వరదలకు ఆదివాసీ ప్రాంతంలో కూలిన ఇళ్లకు పరిహారం చెల్లింపులో ప్రభుత్వం, అధికారులు తాత్సారం చేయడం సరికాదని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడ రాధాకృష్ణ ఆరోపించారు. గతనెలలో కురిసిన భారీ వర్షాలకు పెదబయలు మండలం బర్రె మామిడి గ్రామానికి చెందిన సింహాచలం అనే వ్యక్తి ఇల్లు సగం గోడ కూలిపోగా, ఉన్నతాధికారుల ఆదేశాలతో బియ్యం, ఉప్పు, పప్పులు, ఇచ్చి చేతులు దులుపుకున్నారన్నారు. అదేనెలలో అనేకమంది ఇళ్లు కూలిపోయిన బాధితులకు ప్రభుత్వపరంగా నష్టపరిహారం అందకపోవడంపై సరికాదనానరు. తక్షణమే బాధితులకు పరిహారమిచ్చి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో లక్ష్మణ్, రాజు పాల్గొన్నారు.

పాడైన రోడ్లను పరిశీలించిన ఎమ్మెల్యే


వర్షాలకు దెబ్బతిన్న రోడ్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మత్స్యలింగం

ప్రజాశక్తి -అనంతగిరి : భారీ వర్షాలకు దెబ్బతిన్న కొండిభ పంచాయతీ కొసమామిడి, అంబోట్ మ్మబడి, బలమామిడి రోడ్లను అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం సోమవారం సందర్శించి పరిశీలించారు, ఈ సందర్భంగా ఆ మాట్లాడుతూ మండలంలోని మారుమూల గిరిజన గ్రామాల రోడ్లు అధ్వానంగా తయారయ్యాయని, ప్రభుత్వం తక్షణమే స్పందించి, బిటి రోడ్లు మంజూరు చేయాలని కోరారు.వర్షాలతో రోడ్లన్నీ రూపుకోల్పోయి, రాకపోకలకు ఇబ్బందికరంగా మారాయని, అత్యవసర సమయాల్లో అంబులెన్స్లు కూడా రాలేనంత దయనీయంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. నేటికీ డోలిసాయంతో రోగులను, గర్భిణులను ఆసుపత్రులకు తరలించే దుస్థితి ఉండడం సరికాదన్నారు. మూరుమూల గ్రామాలన్నింటికీ, శాశ్వతంగా ఉండేలా పటిష్టమైన బిటి, సిసి రోడ్లను మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక ఎంపిపి శెట్టి, నీలవేణి, వైసిపి మండల అధ్యక్షులు రేగబోయిన స్వామి, మాజీ ఎంపిటిసిలు, సర్పంచులు కార్యకర్తలు పాల్గొన్నారు.

డిఎఫ్టి పరిజ్ఞానంపై గీతంలో వర్క్షాప్

ప్రజాశక్తి-మధురవాడ : భౌతిక, రసాయన శాస్త్రాలలో ఉపయోగించే డిఎఫ్టి (డెన్సిటి ఫంక్షనల్ థియరీ)పై ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక అధ్యాపకులకు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం సెంటర్ ఫర్ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ఆధ్వర్యాన ఐదురోజుల పాటు నిర్వహించే వర్క్షాప్ను సోమవారం ముఖ్యఅతిథిగా హజరైన ప్రముఖ శాస్త్రవేత్త ప్రొఫెసర్ ఉమేష్ వి.వాగ్మరే ప్రారంభించారు. జీవ రసాయన, భౌతిక శాస్త్రాలలో డిఎఫ్టి పరిజ్ఞానం ఏ విధంగా వినియోగించాలో వివరించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కెఎస్.కృష్ణ మాట్లాడుతూ, పరిశోధనలకు గీతం విశ్వవిద్యాలయం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. అధ్యాపకులు బోధనతో పాటు పరిశోధనలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో గీతం మూర్తి ప్రయోగశాలల పర్యవేక్షకులు, విశిష్ట ప్రొఫెసర్ బివిఆర్.టాటా, గీతం సెంటర్ ఫర్ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ డైరక్టర్ ప్రొఫెసర్ జివిఆర్.శర్మ, గీతం సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె.వేదవతి, భౌతిక, రసాయ శాస్త్ర విభాగాధిపతు ప్రొఫెసర్ కవిత, ప్రొఫసర్ ఎన్వి.ఎస్.వేణుగోపాల్ ప్రసంగించారు. ఈ కార్యశాలలో డిఎఫ్టికి సంబంధించిన వివిధ అంశాలపై చెన్నై ఐఐటి ప్రొఫెసర్ వి.సుబ్రహ్మణ్యం, హైదరాబాద్ ఐఐటి ప్రొఫెసర్లు మనీష్కుమార్ నిరంజన్, బిఎస్.మాలిక్, ముంబై ఐఐటి ప్రొఫెసర్ గోపాలన్ రాజారామన్ తదితరులు అధ్యాపకులకు అవగాహన కల్పించారు.


అతిథులను సన్మానిస్తున్న గీతం ప్రతినిధులు

వాడవాడలా రాజశేఖర్రెడ్డి వర్ధంతి


అడ్డతీగలలో వైఎస్ఆర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న రాఘవ తదితరులు

ప్రజాశక్తి- యంత్రాంగం

చింతూరు : చింతూరు మెయిన్ రోడ్లోని రాజశేఖర్ రెడ్డి విగ్రహం వైసిపి నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ సవలం అమల, చింతూరు, కుమ్మూరు సర్పంచ్లు కారం కన్నారావు, ముచ్చిక నాగార్జున, వైసిపి నాయకులు కోట్ల కృష్ణ , అక్బర్ అలీ, పండా నాగరాజు, శ్యామల విజయ రెడ్డి, ఎస్కే కాజా తదితరులు పాల్గొన్నారు.

మోతుగూడెం : చింతూరు మండలం మోతుగూడెం పంచాయతీ పరిధిలో పోల్లూరు గ్రామంలో రాజశేఖరరెడ్డి చిత్ర పటానికి మోతుగూడెం పంచాయతీ సర్పంచ్ అకేటి సీత పూల దండ వేసి నివాళి లర్పించారు. పోల్లూరు స్కూల్ పిల్లలు 50 మందికి బుక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు మల్లూరి రమాదేవి; పల్లాల మాదిరెడ్డి; వల్లెల లింగమ్మ; రెడ్డి త్రిమూర్తులు; వేగి రాజా పాల్గొన్నారు.

రాజవొమ్మంగి : వైసీపీ మండల అధ్యక్షులు సింగిరెడ్డి రామకృష్ణ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ వద్ద వైయస్సార్ విగ్రహానికి వైసీపీ నేతలు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, కొంగర మురళీకృష్ణ, కె.వీరబాబు, కె దుర్గాప్రసాద్, ఎన్ కుశరాజు, డి వెంకటేశ్వరరాజు పాల్గొన్నారు.

అడ్డతీగల : స్థానికఎంపీడీవో ఆఫీస్ ఆవరణలోని వైయస్సార్ విగ్రహానికి ఎంపీపీ బొడ్డపాటి రాఘవ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కార్యక్రమం పాల్గొన్న అడ్డతీగల జడ్పిటిసి మద్దాల వీర్రాజు, తోట రాజేశ్వరరావు, పప్పుల చిట్టెమ్మ, శ్రీనివాస్, మిర్తివాడ రాజబాబు, నక్కా మోహన్, నిమ్మల శ్రీను, అడపా పెద్దకాపు పాల్గొన్నారు.

సీలేరు : జీకే వీధి మండలం సీలేరులో రాజశేఖర్రెడ్డి చిత్రపటానికి సర్పంచ్ దుర్జో, ఎంపీటీసీ పిల్ల సాంబమూర్తి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైసిపి కార్యకర్తలు గణేష్ స్వర్ణలత పాల్గొన్నారు.

పెదబయలు : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని పెదబయలులో ఆయన విగ్రహానికి వైసిపి నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉమ్మడి ఆంధ్ర ముఖ్యమంత్రిగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జెడ్పిటిసి కూడా బొంజుబాబు, వైస్ ఎంపిపి రాజుబాబు, మండల పార్టీ ఉపాధ్యక్షులు పాంగి సింహాచలం, సర్పంచులు ఎంపిటిసిలు, మండల నాయకులు పాల్గొన్నారు

మాతా, శిశు మరణాల నివారణే లక్ష్యం

-పనిచేసే గ్రామాలను అంగన్వాడీలు దత్తత తీసుకోవాలి
-లబ్ధిదారుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
-అంగన్వాడీలకు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశం

ప్రజాశక్తి- పాడేరు: అంగన్వాడీలు తాము పనిచేస్తున్న గ్రామాన్ని దత్తత తీసుకొని, అక్కడ మాతా శిశు మరణాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ స్పష్టం చేసారు. సోమవారం జాతీయ పౌష్టికాహార మాసోత్సవం సందర్భంగా స్థానిక కాఫీ హౌస్లో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ, ఈ నెల ఒకటవ తేదీ నుండి 30 వ తేదీ వరకు జరుగు ఈ మాసోత్సవాలలో పిల్లలకు యుక్త వయసు ఆడ పిల్లలకు, గర్భిణులకు రక్త హీనత నిర్ధారణ శిబిరాలు నిర్వహించి అవగాహన కల్పించాలన్నారు. పిల్లల ఎదుగుదలపై దృష్టి పెట్టి, తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఆరు నెలలు నిండిన శిశువులకు అదనపు ఆహారాన్ని అందజేయాలని సూచించారు. సాంకేతికను వినియోగించి పౌష్టికాహారం అందేవిధంగా ట్రాక్ చేయాలని, క్షేత్ర పరిశీలనలో పిల్లల ఎదుగుదల నమోదు చేయాలని, లబ్దిదారుల వివరాలు మొబైల్ యాప్లో అప్ డేట్ చేయాలని ఆదేశించారు. వ్యక్తిగత, సామాజిక పరిశుభ్రతలపై అవగాహన కల్పించి వారిని మెరుగైన ఆరోగ్యం పొందేందుకు ప్రోత్సహించాలన్నారు. అన్ని శాఖల సహకారంతో విస్తృత ప్రచారం చేసి, పౌష్టికాహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

గర్భం ధరించిన మూడవ నెలలో తప్పనిసరిగా నమోదు చేయకపోవడం, డాక్టర్లు, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు ఇచ్చిన సలహాలు, సూచనలు గర్భిణులు పాటించకపోవడం, బాల్య వివాహాలు, రక్త హీనత, కొత్త జంటలకు అవగాహన లేకపోవడం తదితర కారణాల వల్ల మాతా శిశు మరణాలు జరిగే అవకాశం ఉందని కలెక్టర్ విశ్లేషించారు. వాటి నివారణకు ప్రతి అంగన్వాడీ కార్యకర్త తమ గామాన్ని దత్తత తీడుకుని మాతా శిశు మరణాలు లేకుండా పనిచేయాలన్నారు. అంగన్వాడీలు ప్రతి వారం గర్భిణిని పరిశీలించాలని, ప్రతి నెలా విలేజ్ హెల్త్ అండ్ న్యూట్రిషన్ డే నిర్వహించాలని సూచించారు. గ్రామాలలో చైల్డ్ మేరేజ్ ప్రొటెక్షన్ అండ్ మోనిటరింగ్ కమిటీ ఆధ్వర్యంలో అవగాహన పెంచి బాల్య వివాహాలు నివారించాలన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే సంబంధిత అంగన్వాడిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గర్భం దాల్చిన నాటి నుండి ప్రసవం జరిగి బిడ్డ ఎదుగుదల వరకూ అంగన్వాడీ కార్యకర్త, ఎఎన్ఎంలు భాద్యత వహించాలని కలెక్టర్ ఆదేశించారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ దినేష్కుమార్

కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు సామూహిక సీమంతాలు, చిన్నారులకు సామూహిక అన్న ప్రాసనలను కలెక్టర్ నిర్వహించారు.కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్.సూర్యలక్ష్మి, డిఎంహెచ్ఒ డాక్టర్ జమాల్ భాషా, డిఇఒ పి.బ్రహ్మజీ, డిఎస్ఒ టి. వెంకటేశ్వర్లు, డిటి ప్రశాంత్, పాడేరు డివిజన్ సిడిపిఒలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

పుష్పాంజలి సాహు లేని లోటు తీరనిది


సంతాపసభలో మాట్లాడుతున్న బొట్టా ఈశ్వరమ్మ

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్, మాధవధార : కంచరపాలెం జోన్ ఐద్వా ఉద్యమ నాయకులు, డ్వాక్రా సంఘాల క్లస్టర్ బాధ్యులు ఎ.పుష్పాంజలి మరణం ఉద్యమానికి తీరని లోటు అని ఐద్వా జిల్లా అధ్యక్షులు బి.పద్మ అన్నారు. పుష్పాంజలి సాహు సంతాపసభను సోమవారం తుమ్మడపాలెం జివిఎంసి కార్యాలయంలో నిర్వహించారు. పుష్పాంజలి సాహూ చిత్రపటానికి ఐద్వా సహాయ కార్యదర్శి ఎం.జయలక్ష్మి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. జోన్ అధ్యక్షులు కె.అనురాధ అధ్యక్షతన జరిగిన సంతాపసభలో పద్మ మాట్లాడుతూ, పుష్పాంజలి సాహు అనారోగ్యంతో గత నెల 24న మరణించారన్నారు. ఆమె 2006లో ఐద్వాలో చేరారని, అన్ని కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవారని తెలిపారు. మహిళా సమస్యలపై నిరంతరం ఎక్కడ ఏ కార్యక్రమానికి పిలుపు వచ్చినా అక్కడకు చేరుకునేవారన్నారు. కంచరపాలెం ఐద్వా జోన్ అధ్యక్షులుగా సాహూ ఎక్కువ కాలం పనిచేశారని, ప్రస్తుతం జోన్ కార్యదర్శిగా ఉంటూ కన్నుమూశారని తెలిపారు. సుభాష్నగర్, తుమ్మడపాలెం, గజపతినగర్, సంకురపేట ప్రాంతాల్లో డ్వాక్రా మహిళలతో సన్నిహిత సంబంధం కలిగి ఉండేవారని, ఆ ప్రాంత ప్రజల సమస్యలపై పనిచేశారని చెప్పారు. కుటుంబ సమస్యల మీద కూడా లీగల్ సెల్ కౌన్సెలింగ్ సెంటర్ల ద్వారా కౌన్సెలింగ్ జరిపించి, బాధిత కుటుంబాలకు బాసటగా నిలిచారన్నారు. భర్త, పిల్లల్ని, కోడల్ని కూడా ప్రజా సంఘాలు, సిపిఎంలో పనిచేసే విధంగా కృషిచేశారని తెలిపారు. క్రమశిక్షణ, నిబద్ధత గల కార్యకర్త అని కొనియాడారు. బాలల సంఘాన్ని, డ్వాక్రా గ్రూపులను, సిపిఎం, మహిళా సంఘాన్ని బలోపేతం చేసే విధంగా కంచరపాలెం జోన్లో అవిశ్రాంత కృషి చేశారని తెలిపారు. కేన్సర్ మహమ్మారి ఆమెను మరణానికి గురి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకులు, మాజీ కార్పొరేటర్ బొట్టా ఈశ్వరమ్మ, దాన్ ఫౌండేషన్ క్లస్టర్ అసోసియేటెడ్ ఈశ్వరి, జోన్ నాయకులు సిహెచ్ కమల, హేమలత, పార్వతి, ఒ.విజయ, గోపాలపట్నం జోన్ నాయకులు వి.ప్రభావతి, లీలావతి, సిఐటియు జోన్ కార్యదర్శి ఒ.అప్పారావు, వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి ఎం.ఈశ్వరరావు, బిఎన్ఆర్ ఫౌండేషన్ నాయకులు ఎస్.అప్పలరాజు, పి.రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శంకర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుని జయంతి

ప్రజాశక్తి-వేపగుంట : నాయుడుతోటలోని శంకర్ ఫౌండేషన్ ఐ హాస్పిటల్లో శంకర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఆత్మకూరి శంకరరావు జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. శంకరరావు విగ్రహానికి ఫౌండేషన్ ట్రస్టీ ఆత్మకూరి కృష్ణకుమార్, అడ్మిన్, ఆపరేషన్స్ జనరల్ మేనేజర్ కె.రాధాకృష్ణన్, డాక్టర్లు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆత్మకూరి కృష్ణకుమార్ తన తండ్రి దార్శనికత, నిబద్ధతను గుర్తుచేసుకున్నారు. శ్రేష్టత వైపు ప్రయాణంలో ఎల్లప్పుడూ మద్దతు ఇస్తున్న శంకర్ ఫౌండేషన్ భాగస్వాములకు కృతజ్ఞతలు తెలిపారు. సమాజానికి సేవ చేయడంలో ఫౌండేషన్ నుంచి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. శంకర్ ఫౌండేషన్ ఇప్పటివరకు 4,52,240 కంటి శస్త్రచికిత్సలు చేసిందని తెలిపారు.

కె.రాధాకృష్ణన్ మాట్లాడుతూ, ఆసుపత్రిలో అత్యుత్తమ వైద్య సదుపాయాలు అందిస్తున్నామని తెలిపారు. శంకర్ ఫౌండేషన్ సమాజ సేవలో నిరంతరం పాల్గొనేవారిని ప్రశంసించారు.

శంకర్ ఫౌండేషన్ పురోభివృద్ధిలో నిత్యం సహాయసహకారాలు అందిస్తున్న కార్పొరేట్ సంస్థల ప్రతినిధులు నవీన్ మఖేజ, అతుల్ కుమార్శ్రీవాస్తవ, ఎల్ఎస్.రావు, ఎస్విఎస్ఎస్ఎన్ రాజు, ఎన్.వెంకటరావు, డాక్టర్ రొక్కం రామ్ మనోహర్, కేశవ మజ్జి కార్యక్రమములో పాల్గొని అంధత్వ నివారణలో శంకర్ ఫౌండేషన్ సమాజానికి చేస్తున్న సేవలను కొనియాడారు. శంకర్ ఫౌండేషన్ ఉచిత సేవలకు తమ సహకారము ఎప్పుడూ ఉంటుందని ప్రకటించారు.

సమాజ సేవ, అభివృద్ధి భాగస్వాములైన శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలకు చెందిన 230 మంది స్వచ్ఛంద సంస్థలు, విజన్ సెంటర్లకు చెందిన ప్రతినిధులను ఈ సందర్భంగా సత్కరించారు. ఆస్పత్రిలోని అత్యాధునిక సదుపాయాలను డాక్టర్ టి. రవీంద్ర, ప్రొఫెసర్ కృష్ణప్రసాద్, డాక్టర్ నస్రిన్, డాక్టర్ శిరీష, డాక్టర్ కృష్ణ, డాక్టర్ సువర్ణ వివరించారు. ఈ కార్యక్రమంలో డిజిఎం వి.రమేష్కుమార్, సీనియర్ మేనేజర్ (అవుట్ రీచ్) అప్పలరాజు, డిప్యూటీ జనరల్ మేనేజర్ బంగారురాజు, డిజిఎం వేణుగోపాల్, ఎజిఎం కనకరాజు పాల్గొన్నారు.


ఐటిడిఎ పిఒకు సమస్యలను విన్నవిస్తున్న యుటిఎఫ్ నాయకులు

ఉపాధ్యాయుల సమస్యలపై యుటిఎఫ్ వినతి

ప్రజాశక్తి-రంపచోడవరం

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రంపచోడవరం ఐటీడీఏ పీవోని యూటీఎఫ్ నాయకులు సోమవారం కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 2001 నుండి 2011 వరకు పనిచేయుచున్న సుమారు 77 మంది అన్ ట్రైన్డ్ ఉపాధ్యాయులకు నేషనల్ ఇంక్రిమెంట్స్ ఇవ్వాలన్నారు. 2024 మార్చిలో తెలుగు, హిందీ పండిట్స్, పీఈటీలకు అప్ గ్రేడ్ చేస్తూ ప్రమోషన్ ఇచ్చిన ఉపాధ్యాయులకు నేటి వరకు ఏడు నెలల నుండి జీతాలు లేక ఇబ్బంది పడుతున్నారని, వారికి జీతాలు మంజూరు చేయాలని కోరారు. రంపచోడవరం డిఎడ్ కాలేజీలో 2024-25 సంవత్సరంలో భర్తీ కాని సీట్లను లోకల్ ట్రైబల్ విద్యార్థులతో భర్తీ చేయాలని కోరారు. రంపచోడవరం ఐటిడిఎ పరిధిలో సెప్టెంబర్ ఐదున ఉపాధ్యాయుల దినోత్సవం జరపాలన్నారు. దీనికి పీవో సానుకూలంగా స్పందించారు. ఉపాధ్యాయుల సమస్యలపై అన్ని యూనియన్ నాయకులతో కోఆర్డినేషన్ సమావేశం కూడా ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వై.వెల్లన్ బాబు, జిల్లా కార్యదర్శి కె.ఆదిరెడ్డి, సబ్ కమిటీ కో కన్వీనర్ కే సూరిబాబు, రంపచోడవరం మండల అధ్యక్షులు సిహెచ్ సనాతన బాబు, మండల ప్రధాన కార్యదర్శి ఎన్ వెంగళరావు, మండల కోశాధికారి డిపి లింగన్న పాల్గొన్నారు.

డ్యామ్లో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

ప్రజాశక్తి-మోతుగూడెం : చింతూరు మండలం, మోతుగూడెం పోలీస్ స్టేషన్ పరిధి పొర్లుబ్ గ్రామం వద్ద డ్యామ్లో సోమవారం గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. మోతుగూడెం పోలీసులు మృతదేహాన్ని బయటకి తీసి పోస్టుమార్టం నిమిత్తం చింతూరు ఏరియా హాస్పిటల్కి తరలించారు. మోతుగూడెం ఎస్ఐ గోపాలరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-కూనవరం : కరెంట్ పనులు చేస్తూ విద్యుత్ షాక్కు గురై ఆదివారం మృతి చెందిన మండలంలోని పల్లూరు గ్రామానికి చెందిన ఆవుల వెంకట రామారావు కుటుంబాన్ని ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ సోమవారం పల్లూరు గ్రామానికి చేరుకొని పరామర్శించారు. జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్టు తరఫున రూ.5000 నగదును వెంకట రామారావు భార్య వెంకటలక్ష్మికి అందజేశారు. కార్యక్రమంలో కూనవరం గ్రామ పెద్దలు ఏడవల్లి భాస్కర్ రావు, షేక్ రసూల్, శ్రీమంతుల సతీష్, సీతారాములు, విజయ్, కర్నాటి శ్రీను పాల్గొన్నారు.

బ్యాంక్ ఆఫ్ ఇండియాలో కొత్త డిపాజిట్ పథకాలు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : దేశంలోని ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఒకటైన బ్యాంక్ ఆఫ్ ఇండియా 7.90 శాతం కంటే ఎక్కువ వడ్డీ రేటును అందిస్తూ 333 రోజుల స్టార్ ధన్ వృద్ధి ఫిక్స్డ్ డిపాజిట్ను సూపర్ సీనియర్ సిటిజన్ల కోసం ప్రారంభించిందని బ్యాంకు విశాఖపట్నం జోన్ డిప్యూటీ జోనల్ మేనేజర్ ఎస్.సీతారాం సోమవారం తెలిపారు. 333 రోజుల ట్రినిటీ ఫిక్స్ డిపాజిట్ సీనియర్ సిటిజన్ కోసం ఏడాదికి 7.75, ఇతరులకు ఏడాదికి 7.25 శాతం రేటుతో వడ్డీ అందించనుందని తెలిపారు. ఫిక్స్ డిపాజిట్పై లోన్, ఆటో విత్డ్రా సౌకర్యం కూడా అందుబాటులో ఉందని అన్నారు. 333 రోజుల స్టార్ ధన్ వృద్ధి ఫిక్స్డ్ డిపాజిట్ను తెరవడానికి కస్టమర్లు ఏదైనా బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచిని సందర్శించవచ్చునని తెలిపారు. బిఒఐ ఓమ్నీ నియో యాప్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ను కూడా ఉపయోగించవచ్చునని చెప్పారు. సవరించిన రేట్లు సెప్టెంబర్ 1 నుంచి అమలులో ఉంటాయన్నారు.

గిరిజన బాలికల వసతి గృహంలో వైద్య శిబిరం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఎల్ఐసి, ప్రజా ఆరోగ్య వేదిక సంయుక్త సహకారంతో గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఎంవిపి కాలనీ సెక్టార్ - 11లోగల గిరిజన కళాశాల బాలికల వసతి గృహంలో నిర్వహించారు. పది మంది స్త్రీల వ్యాధి నిపుణుల డాక్టర్ల బందం డాక్టర్ వైఎల్.నరసింగరావు, డాక్టరు సౌమినితో కలిసి వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు తిరుపతిరావు మాట్లాడుతూ హాస్టల్లోగల విద్యార్థులకు చర్మ వ్యాధులు, రక్తహీనత వంటి వ్యాధులు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వాటిని గుర్తించి ఎల్ఐసి, ప్రజా ఆరోగ్య వేదిక వంటి సంస్థలతో మాట్లాడి వైద్య శిబిరం ఏర్పాటు చేశామని తెలిపారు. కెజిహెచ్ మాజీ ప్రొఫెసర్ వైఎల్.నరసింగరావు మాట్లాడుతూ పిల్లల్లో రక్తహీనత పెరుగుతోందన్నారు. కార్యక్రమంలో ఎల్ఐసి యూనియన్ నాయకులు వరప్రసాద్, కామేశ్వరి, సత్యనారాయణ, పూర్ణిమ, ప్రజా ఆరోగ్య వేదిక నాయకులు చంద్రమౌళి, శేషు కళధర, గిరిజన సంఘం నాయకులు పాల్గొన్నారు. 400 మంది కళాశాల విద్యార్థినులకు పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు.

ఘనంగా పవన్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-మారేడుమిల్లి

పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు సందర్భంగా స్థానిక వై జంక్షన్లో జనసేన నాయకులు మళ్ల దుర్గాప్రసాద్, భీశెట్టి సత్య, కేక్ కట్ చేశారు. అనంతరం బైక్ ర్యాలీ చేపట్టారు. సచివాలయం వద్ద మొక్కలు నాటారు. పిహెచ్సిలో రోగులకు పాలు, రొట్టెలు, ఓఆర్ఎస్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొరగని సువర్ణ రాజు, కూటమి నాయకులు గురుకు శేషు కుమార్, భీశెట్టి అప్పాజీ, రేవుల జానకి రెడ్డి, బద్రి, ఎలమంద, కలాం శ్రీను, తేజ, కత్తుల సోమిరెడ్డి పాల్గొన్నారు.



అడ్డతీగలలో చీరలు పంపిణీ చేస్తున్న నాయకులు

అడ్డతీగల : జనసేన పార్టీ నాయకులు కుప్పాల జయరాం ఆధ్వర్యంలో అడ్డతీగల ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా మదర్ థెరిసా విగ్రహానికి పూలమాలవేశారు. ఎలిమెంటరీ స్కూల్లో 30 మొక్కలు నాటారు. దేవిగుడి సెంటర్ దగ్గర 4 కేజీలు కేక్ కట్ చేశారు. 50 మంది వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. ఆసుపత్రిలో 60 మంది రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పొడుగు సాయి, వెంకటేష్, బాబి, అప్పాజీ, సత్యనారాయణ, వరలక్ష్మి, బేబీ రాణి, సీత పాల్గొన్నారు.

కూనవరం : మండలంలో జనసేన నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. కూనవరం బస్టాండ్ సెంటర్ వద్ద కూటమి నాయకులతో కలిసి పవన్ కల్యాణ్ చిత్రపటానికి గజమాలవేసి పాలాభిషేకం చేశారు. కేక్ కట్ చేశారు. అనంతరం మొక్కలు నాటారు. కోతులగుట్ట ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు.

దేవీపట్నం : మండలంలోని ఇందుకూరుపేటలో వెలుగు కార్యాలయం వద్ద జనసేన నాయకులు కుర్ల రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా జనసేన జెండా ఆవిష్కరణ చేశారు. జగ్గంపేట నియోజకవర్గం జనసేన ఇన్ఛార్జి తుమ్మలపల్లి రమేష్ చేతుల మీదుగా భారీ కేకు కట్ చేసి పిల్లలకు పంచిపెట్టారు. అనంతరం సర్పంచ్ కారం కృష్ణ బాబు, తహశీల్దారు పి.రామకృష్ణ, ఎంపీడీవో డిఎన్ రత్నకుమారి, ఏపీఓ లక్ష్మీనారాయణ తదితరులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో కూటమి నాయకులు మరిచెట్ల బుచ్చిబాబు, మాగాపు బాబురావు, కొత్తపల్లి సత్యనారాయణ, కట్టుమూరి వీరబాబు, మట్ట పెద్దకాపు, పోతుల గాంధీ, దివిటి ఆంజనేయులు పాల్గొన్నారు.

విఆర్.పురం : మండలంలోని జీడిగుప్ప, శ్రీరామగిరి, సీతంపేట, చొక్కానపల్లి, రేఖపల్లి తదితర గ్రామాల్లో పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. విఆర్ పురం సంతపాకల వద్ద జెండాను ఆవిష్కరించారు. పవన్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేశారు. రేఖపల్లి ప్రభుత్వ ఆస్పత్రుల్లో రోగులకు పాలు, రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. మొక్కలు నాటారు. పేదవారికి నిత్యవసర సరుకులు అందించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వాళ్ళ. రంగారెడ్డి, కూటమి నాయకులు ములకాల సాయికృష్ణ, బాగుల ప్రమీల, బాగుల అంజనరావు, కోట్ల రామ్మోహన రెడ్డి, కనుగుల శ్రీనివాస్ ఆచంట శ్రీను, ముత్యాల రామారావు పాల్గొన్నారు.

సీలేరు : జీకే వీధి మండలం సీలేరులో కూటమి నాయకులు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకుడు బాలకృష్ణ, సన్యాసిరావు వనమల రాము పాల్గొన్నారు.

రాజవొమ్మంగి : జనసేన మండల అధ్యక్షులు బి త్రిమూర్తులు ఆధ్వర్యంలో పలు చోట్ల కేక్ కట్ చేసి సంబరాలను జరువుకున్నారు. దూసరపాము గ్రామంలో జనసేన జెండా స్థూపాన్ని ఆవిష్కరించారు. ఆసుపత్రిలో రోగులకు రొట్టెలు, పాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు జి రమణి, సిహెచ్.శివ, నాయకులు సిహెచ్ అప్పారావు, పి అప్పారావు, జి పెద్దిరాజు పాల్గొన్నారు.

పాడేరు : జనసేన, అధ్యక్షులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 56వ పుట్టినరోజు వేడుకలను ఆ పార్టీ అరకు పార్లమెంట్ ఇన్ఛార్జి వంపురీరు గంగులయ్య ఆధ్వర్యంలో చింతపల్లి,పాడేరు ప్రాంతంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. పాడేరు జనసేన కార్యాలయంలో రెడ్ క్రాస్ బ్లడ్బ్యాంకు ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 19 యూనిట్లు రక్తాన్ని సేకరించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జమాల్ బాషా, డాక్టర్ రాజీవ్, కోఆర్డినేటర్ లోహితస్, సభ్యులు సూర్యారావు పాల్గొన్నారు.

అరకులోయ/ అరకులోయ రూరల్: పవన్కల్యాణ్ జన్మదినంసందర్భంగా అరకులోయ ముఖద్వారం నుంచి బంకు మండల పరిషత్ కార్యాలయం టౌన్షిప్ మీదుగా అభిమానులు కార్యకర్తలు, కూటమి నాయకులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. నాలుగు రోడ్ల జంక్షన్లో పవన్కల్యాణ్ బర్త్డే కేకును దొన్నుదొర,దాసుబాబు,సంయుక్తంగా కట్ చేసి అభిమానులకు పంచారు. అరకు నియోజకవర్గ జనసేన, టిడిపి ఇన్ఛార్జిలు చిరంజీ, సియ్యారి దొన్నుదొర, పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టేలి దాసుబాబు, బిజెపి మండల అధ్యక్షులు రామచందర్, భారీ సంఖ్యలో కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

హుకుంపేట: జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా మాట్టుజోరు గ్రామంలో మొక్కలు నాటారు. గ్రామంలోని కేక్ కటింగ్ చేసి సంబరాలు చేసుకున్నారు.జనసేన ఉమ్మడి జిల్లా కార్యనిర్వాహక కమిటీ సభ్యులు పరదాని. సురేష్, మండల కార్యదర్శి మజ్జి మహేష్ , కిల్లోమూర్తి, ఉదయ్, చిరు, రాజేష్ పాల్గొన్నారు

అత్తను హతమార్చిన కోడలు

ప్రజాశక్తి-రాజవొమ్మంగి : అత్తను కోడలు కర్రతో కొట్టి హతమార్చిన సంఘటన మండలంలోని కొండపల్లి గ్రామంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది, పోలీసుల కథనం ప్రకారం... మండలంలోని కొండపల్లి గ్రామానికి చెందిన ఈకా లక్ష్మి (65) ఆమె కోడలు జ్యోతికి వివాహేతర సంబంధాలు అంటగడుతూ, తరచు గొడవ పడుతుండడంతో కోడలు ఆవేశంతో అత్త లక్ష్మిని కర్రతో కొట్టింది. దీంతో లక్ష్మి మృతి చెందింది. దీనిపై మృతురాలి అన్నయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ఎన్ సన్యాసినాయుడు, ఎస్ఐ ఎస్ వెంకయ్య తెలిపారు,

వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి -సీలేరు : భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగి పొరులుతున్నాయని, రాకపోకలు సాగించేటప్పుడు జీకే వీధి మండల ప్రజలు జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని సిపిఎం మండల కమిటీ సభ్యులు కొర్ర బాలయ్య సోమవారం ఒక ప్రకటనలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నిత్యవసర సరుకులు కొనుగోలు చేయడానికి వేరే గ్రామానికి బయటికి వెళ్లేటప్పుడు వాగులు దాటేందుకు సాహసోపేతమైన చర్యలకు పాల్పడుద్దని పేర్కొన్నారు. అత్యవసర సమయంలో వైద్య సేవలు పొందాలంటే జాగ్రత్తలు పాటిస్తూ వాగులు దాటాలని కోరారు. సీజన్ వారి వ్యాధులు పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

నేరాలపై ప్రజలకు అవగాహన

ప్రజాశక్తి-విఆర్.పురం : మండలంలోని రేఖపల్లిలో ప్రజలకు నేరాలపై యటపాక సర్కిల్ ఇన్స్పెక్టర్ కన్నపరాజు సోమవారం అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాలు నివారణ తీసుకోవాల్సిన జాగ్రత్తలు, జరిగే నష్టాలపై వివరించారు. అతి వేగంగా వాహనాలు నడిపినా పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్లిన చర్యలు తప్పవని హెచ్చరించారు యువత డ్రగ్స్ మత్తు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎక్కడైనా ఎవరైనా గంజాయి అక్రమ రవణా చేసిన అటువంటి జాడలు ఉన్న వాహన దారులు తమ పోలీస్ శాఖకు వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సత్యనారాయణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

భారీగా రైళ్ల రద్దు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : దక్షిణ మధ్య రైల్వేలో భారీ వర్షాల కారణంగా విజయవాడ - రాజమండ్రి మధ్య ట్రాక్ దెబ్బతినడంతో ఆ మార్గంలో ప్రయాణించే సుమారు 26 రైళ్లను మూడు రోజుల పాటు రద్దు చేస్తున్నట్లు ఈస్ట్ కోస్ట్ రైల్వే వాల్తేరు డివిజన్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ కె.సందీప్ తెలిపారు. ఈ క్రమంలో సెప్టెంబర్ 3న 12717 విశాఖపట్నం - విజయవాడ రత్నాచల్ ఎక్స్ప్రెస్, 12718 విజయవాడ - విశాఖపట్నం రత్నాచల్ ఎక్స్ప్రెస్, 17239 గుంటూరు - విశాఖపట్నం సింహాద్రి ఎక్స్ప్రెస్, 17240 విశాఖపట్నం - గుంటూరు సింహాద్రి ఎక్స్ప్రెస్, 17243 గుంటూరు - రాయగడ ఎక్స్ప్రెస్, 17244 రాయగడ - గుంటూరు ఎక్స్ప్రెస్, 12841 షాలిమర్ - ఎంజిఆర్ చెన్నై సెంట్రల్ కోరమండల్ ఎక్స్ప్రెస్, 12864 ఎస్ఎంవి బెంగుళూరు - హౌరా సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్, 12739 విశాఖపట్నం - సికింద్రాబాద్ గరీబ్ రథ్ ఎక్స్ప్రెస్, 12774 సికింద్రాబాద్ - షాలిమార్ ఎసి ఎక్స్ప్రెస్, 20707 సికింద్రాబాద్ - విశాఖపట్నం వందే భారత్ ఎక్స్ప్రెస్, 20708 విశాఖపట్నం - సికింద్రాబాద్ వందే భారత్ ఎక్స్ప్రెస్, 20833 విశాఖపట్నం - సికింద్రాబాద్ వందే భారత్ ఎక్స్ప్రెస్, 20834 సికింద్రాబాద్ - విశాఖపట్నం వందే భారత్ ఎక్స్ప్రెస్, 08584 తిరుపతి-విశాఖపట్నం ప్రత్యేక రైలు, 12862 మహబూబ్ నగర్ - విశాఖపట్నం సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్, 17480 తిరుపతి - పూరీ ఎక్స్ప్రెస్, 12861 విశాఖపట్నం - మహబూబ్ నగర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ రద్దయ్యాయి.

అదేవిధంగా సెప్టెంబర్ 4న 17239 గుంటూరు - విశాఖపట్నం సింహాద్రి ఎక్స్ప్రెస్, 17240 విశాఖపట్నం - గుంటూరు సింహాద్రి ఎక్స్ప్రెస్, 17243 గుంటూరు రాయగడ ఎక్స్ప్రెస్, 17244 రాయగడ - గుంటూరు ఎక్స్ప్రెస్, 12733 షాలిమార్ - సికింద్రాబాద్ ఎసి ఎక్స్ప్రెస్, 18046 హైదరాబాద్ - షాలిమార్ ఈస్ట్ కోస్ట్ ఎక్స్ప్రెస్, 20806 న్యూఢిల్లీ -విశాఖపట్నం ఎపి ఎక్స్ప్రెస్, 11019 సిఎస్టి ముంబయి - భువనేశ్వర్ కోణార్క్ ఎక్స్ప్రెస్లను రద్దు చేశారు

సెప్టెంబర్ 5వ తేదీన 17239 గుంటూరు - విశాఖపట్నం సింహాద్రి ఎక్స్ప్రెస్, 17240 విశాఖపట్నం - గుంటూరు సింహాద్రి ఎక్స్ప్రెస్, 17243 గుంటూరు - రాయగడ ఎక్స్ప్రెస్, 17244 రాయగడ - గుంటూరు ఎక్స్ప్రెస్లను రద్దు చేశారు

సెప్టెంబర్ 6వ తేదీన 17240 విశాఖపట్నం - గుంటూరు సింహాద్రి ఎక్స్ప్రెస్, 17244 రాయగడ - గుంటూరు ఎక్స్ప్రెస్, 22817 హౌరా -మైసూర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్లను రద్దు చేశారు.